క్లుప్తంగా

వైభవంగా చెల్లియమ్మన్ ఊంజల్‌సేవ



నాగలాపురం: మండలంలోని చెల్లియమ్మన్ ఆలయంలో ఊంజల్‌సేవను వైభవంగా నిర్వహించారు. ఆదివారం భక్తులు ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు పెట్టి అమ్మవారిని దర్శించుకున్నారు.

కీటక వ్యాధులతో అప్రమత్తం



ప్రమాణం చేస్తున్న వైద్య సిబ్బంది

నారాయణవనం: దోమలు, కీటకాలతో వ్యాప్తి చెందే వ్యాధుల పట్ల అప్రమత్తతతో వ్యవహరించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని మండల వైద్యాధికారి దర్శిత్‌రాజ్ పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఏఎన్‌ఎంలు, మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్లతో ప్రమాణం చేయించారు. సీహెచ్‌ఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పేదల సేవే మాధవసేవ



ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యావసర సరుకులు అందిస్తున్న అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: పేదలకు సేవ చేయడమే మాధవ సేవ అని శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని నగరివీధిలో ఉన్న హెల్పింగ్‌హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతులకు నెలసరి నిత్యావసర సరుకులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ 141 నెలలుగా నిత్యావసర సరుకులు అందిస్తున్న సంస్థ నిర్వాహకులు మునీర్‌బాషాను అభినందించారు. ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు వచ్చి సాటివారికి సాయం చేయాలన్నారు. పదిమందికి సేవ చేసేవారు ఎప్పటికీ అభినందనీయులే అన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు మునీర్‌బాషా, సభ్యులు గరికపాటి రమేష్‌బాబు, రాజేశ్వరరావు, హరినాథ్ నాయుడు, ఉదయ్‌కుమార్, డిల్లీకుమార్, బాబాఫరీద్, గాంధీ, గిరి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విజయగణపతి విగ్రహ ప్రతిష్ట



ఏర్పేడు: మండలంలోని నచ్చనేరి పంచాయతీ పరిధిలోని దుర్గిపేరి గ్రామంలో నూతనంగా నిర్మించిన విజయ గణపతి ఆలయంలో కుంభాభిషేక పూజలు ఘనంగా జరిగాయి. ఆదివారం ఉదయం ఆలయంలో గణపతి, లక్ష్మీ హోమం, నూతన విగ్రహానికి క్షీరాభిషేకం, గోపుర శిఖర కలశ ప్రతిష్టాపన, ప్రత్యేక అలంకరణతో నూతన విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేపట్టారు. వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, సర్పంచ్ మునిరామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, కేశవులురెడ్డి, బాలకృష్ణారెడ్డి, కుమార్‌రెడ్డి, మునిరత్నంరెడ్డి, వీరరాఘవరెడ్డి, వెంకటస్వామిరెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కల్వర్టుకు గోడలను నిర్మించండి



బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కేటీ రోడ్డు నుంచి కల్లివెట్టు గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఉన్న కల్వర్టుకు ఇరువైపుల గోడలు లేకపోవడంతో వాహనాలకు ప్రమాదం పొంచి ఉంది. కల్వర్టుకు గోడలు లేకపోవడంతో వాహనాలు కల్వర్టులో పడిపోతున్నాయి. ఆరు నెలల క్రితం కారు గోడ లేకపోవడంతో కాలువలో పడిపోయింది. కల్వర్టు గోడలను నిర్మించాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాహనదారులు వాపోతున్నారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి కల్వర్టుకు మరమ్మతులు చేపట్టవలసిన అవసరం ఎంతైనాఉంది.

ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

పిచ్చాటూరు: శనివారం సత్యవేడు నియోజకవర్గంలో జరిగిన సర్పంచ్, వార్డు సభ్యుల ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయఢంకా మోగించిందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే పిచ్చాటూరులో పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని మండలాల్లో ఒక సర్పంచ్ 13 వార్డులు సభ్యులు స్థానాలకు శనివారం ఎన్నికలు ముగిసిందన్నారు. ఇందులో పిచ్చాటూరు అడవికొడియంబేడు సర్పంచ్ స్థానంలో వైఎస్సార్‌సీపీ మద్దతుదారు అభ్యర్థికె.కిరణ్‌కుమార్ విజయం సాధించారన్నారు. అలాగే 13 వార్డు సభ్యుల స్థానాల్లో 12 స్థానాలు వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు గెలవగా కేవలం టీడీపీ ఒక్క స్థానానికే పరిమితమైందన్నారు.

2024లోనూ ఇదే ఫలితాలు పునరావృతం కావాలి

2024 సాధారణ ఎన్నికల్లో సైతం ఇదే ఫలితాలు పునరావృతం కావాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. వార్డు సభ్యులు ఉప ఎన్నికల్లో 13 11 వార్డులు ఏకగ్రీవమైనా, పిచ్చాటూరు మండలంలో మాత్రం సర్పంచ్, ఒక వార్డు సభ్యుని ఎన్నికలకు టీడీపీ పోటీ పెట్టిందన్నారు. ఈ ఎన్నికల ద్వారా కులాల మధ్య చిచ్చు పెట్టి, డబ్బులు, చీర, పంచె వంటి ప్రలోభాలకు గురి చేశారని మండిపడ్డారు. వీటితో పాటు టీడీపీ జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు ఈ ఎన్నికల్లో పాల్గొని శాంతి భద్రత సమస్య సృష్టించి తద్వారా తమ ఉనికిని చాటుకోవడానికి యత్నించడం దారుణమన్నారు. వీటన్నింటిని గమనించిన ప్రజలు తమ ఓటు ద్వారా టీడీపీకి తగిన బుద్ధి చెప్పారన్నారు. జగనన్న సంక్షేమ పాలనకు ప్రజలు మరోసారి పట్టం కట్టారన్నారు. ఈ విజయాన్ని ముఖ్యమంత్రి జగనన్నకు కానుకగా అందిస్తామని, 2024లో ప్రజలు మరోసారి జగనన్నకు అండగా నిలవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్‌నాయుడు, వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు సుశీల్‌కుమార్‌రెడ్డి, అపరంజిరాజు, ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌ఎం సురేష్, రైతు సలహా మండలి చైర్మన్ చిన్నదొరై, సచివాలయ కన్వీనర్ తొప్పయ్య, ఎంపీటీసీ సభ్యులు రమేష్ రాజు, పొలపద్మనాభం, వార్డు సభ్యులు బాలసుబ్రమణ్యం రాజు, నేతలు చలపతిరాజు, మోహన్, చెంగల్రాయ రెడ్డి, బాబురెడ్డి, సుబ్రమణ్యం, మునిచంద్రశేఖర్, రమేష్ పాల్గొన్నారు.

సత్యవేడు



గిరిజ, 6వ వార్డు, మల్లవారిపాళెం తూర్పు, సత్యవేడు మండలం



వసంత, 2వ వార్డు, ఇరుగళం, సత్యవేడు మండలం.

సత్యవేడు: మండలంలోని మల్లవారి పాళెం తూర్పు 6వార్డు కు వైఎస్సార్‌సీపీ మద్దతుదారు వెట్టి గిరిజ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఇరుగుళం పంచాయతీలో 2వ వార్డుకు వైఎస్సార్‌సీపీ మద్దతుదారు అభ్యర్థి వసంత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పిచ్చాటూరు మండలం

పిచ్చాటూరు: మండలంలోని రెండు వార్డులను వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. అడవిశంకరాపురం 1వ వార్డులో రామ్మూర్తి, గోవర్ధనగిరి 7వ వార్డులో బాలసుబ్రమణ్యం రాజు ఎన్నికల్లో విజయ ఢంకా మోగించారు.



బాలసుబ్రమణ్యంరాజు, 7వ వార్డు, గోవర్ధనగిరి, పిచ్చాటూరు మండలం



రామ్మూర్తి, 1వ వార్డు, అడవిశంకరాపురం, నిచ్చాటూరు మండలం

● వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు మొత్తం ఏకగ్రీవం

రేణిగుంట: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరిగిన పంచాయతీ ఉప ఎన్నికల్లో రెండు సర్పంచ్ స్థానాలు, 7 వార్డు సభ్యుల స్థానాలు వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో నియోజకవర్గవ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి. గెలుపుబావుటా ఎగురేసిన అభ్యర్థులను ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అభినందించారు. వచ్చే ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో పని చేసి వైఎస్సార్‌సీపీకి భారీ విజయం చేకూరేలా పని చేయాలని కోరారు.

అందరూ ఏకగ్రీవం..

1 పెనుమల్లం(ఏర్పేడు మండలం)- తూముల సునీత(సర్పంచ్)
2. పెన్నలపాడు(తొట్టంబేడు మండలం) - రేవతి

వార్డు సభ్యులు:

ఏర్పేడు మండలం:

1. జంగాలపల్లి(7వ వార్డు) - బొర్రా చాముండేశ్వరి
2. మడిబాక(3వ వార్డు)- సుబ్బమ్మ
3. పంగూరు(10వ వార్డు) - వెంకటమ్మ
4. కందాడ(6వ వార్డు) - లక్ష్మీదేవి

రేణిగుంట మండలం:

1. గురవరాజుపల్లి(6వ వార్డు) - చంద్రయ్య

శ్రీకాళహస్తి మండలం:

1. జగ్గరాజుపల్లి(5వ వార్డు)- యానాది బుజ్జమ్మ
2. బొక్కసంపాళెం(2వ వార్డు) - నాగూరమ్మ



వార్డు సభ్యురాలు బొర్రా చాముండేశ్వరి



వార్డు సభ్యురాలు వెంకటమ్మ



వార్డు సభ్యురాలు లక్ష్మీదేవి



వార్డు సభ్యుడు కుంట్రపాకం చంద్రయ్య



డిక్లరేషన్ అందుకుంటున్న వార్డు సభ్యురాలు బుజ్జమ్మ



డిక్లరేషన్ అందుకుంటున్న వార్డు సభ్యురాలు నాగూరమ్మ

బుచ్చినాయుడుకండ్రిగ



నెలవాయి 7వ వార్డు సభ్యుడు కేశవులు



వీఎస్‌పురం 3వ వార్డు సభ్యురాలు వెంకటమ్మ



నెరిణికండ్రిగ 6వ వార్డు సభ్యురాలు గంగమ్మ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని నెలవాయి 7వ వార్డుకు కేశవులు, వీఎస్‌పురం 3వ వార్డుకు వెంకటమ్మ, నెరిణికండ్రిగ 6వ వార్డుకు గంగమ్మ సభ్యులుగా ఏకగ్రీవం అయ్యారు. వీరంతా వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు.

నారాయణవనం మండలం..

రెండు వార్డులు ఏకగ్రీవం



ఏలుమలై



మహేష్

నారాయణవనం: మండలంలోని రెండు పంచాయతీలలో రెండు వార్డులకు వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నారాయణవనం పంచాయతీ 4వ వార్డుకు ఎస్‌ఎం ఏలుమలై, డీకే పాళ్యం పంచాయతీ 4వ వార్డుకు మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

సత్యవేడు: మండలంలోని కొల్లడం పంచాయతీలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం ఉదయం 9గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ కే.సుశీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

ప్రారంభానికి సిద్ధంగా పీహెచ్‌సీ భవనం



చిన్నపాండూరులో నిర్మించిన పీహెచ్‌సీ భవనం

రూ.1.87కోట్లతో నూతన భవన నిర్మాణం

వరదయ్యపాళెం: మండలంలోని చిన్నపాండూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి నూతన భవనం సర్వాంగసుందరంగా అభివృద్ధి చేశారు. ప్రస్తుతమున్న భవనం 40ఏళ్ల నాటిది. ఈ భవనం పూర్తిగా శిథిల దశకు చేరుకుని పైకప్పు పెచ్చులూడుతుండడంతో ఆస్పత్రి సిబ్బంది, వైద్యులు విధులు నిర్వర్తించేందుకు నానా ఇబ్బందులు పడేవారు. వర్షాకాలం వస్తే భవనం పూర్తిగా ఉరుస్తూ అవస్థలు పడేవారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆస్పత్రి భవన ఇబ్బందులు గురించి అటు స్థానికులు, ఇటు ఆస్పత్రి వర్గాలు పలుమార్లు అప్పటి ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా స్పందన లేదు. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించే దిశగా అడుగులు వేసింది. ఆ దిశగా ప్రవేశపెట్టిన నాడు-నేడు పథకం ద్వారా ఆస్పత్రి భవన ఇబ్బందులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రూ.1.87కోట్లు నిధులు మంజూరు చేయించారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా జరిగిన టెండర్‌లో పనులు చేజిక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి పూర్తిస్థాయిలో ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేశారు. అధునాతనమైన వసతులతో పేద ప్రజల వైద్యసేవలకు అనుగుణంగా నిర్మించిన నూతన భవనాన్ని త్వరలోనే అధికారికంగా ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు.

అక్కమ్మ దేవతకు పూజలు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కాటూరు గ్రామంలోని గ్రామ దేవత అక్కమ్మ దేవతకు ఆదివారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. అక్కమ్మ విగ్రహానికి అభిషేకాలు చేసి, పూలతో అలంకరించారు. కాటూరు గ్రామస్తులందరూ అక్కమ్మ దేవతకు పొంగళ్లు పెట్టి, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ప్రసాదాలను పంపిణీ చేశారు. మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

శ్మశానానికి దారేది?



పొలాల్లో శవాన్ని తీసుకెళుతున్న దృశ్యం (ఫైల్)

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కొత్త పాళెం గ్రామంలో శ్మశానానికి దారి లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. శ్మశానం గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉండడంతో శవాన్ని తీసుకెళ్లడానికి నానా అవస్థలు పడుతున్నారు. శ్మశానం పంట పొలాల మధ్యలో ఉండడంతో శవాన్ని పొలాల్లో మోసుకెళ్లలేకపోతున్నారు. శ్మశానానికి గతంలో దారి ఉండేదని ఇప్పుడు దారిని కొందరు ఆక్రమించుకోవడంతో ఇబ్బంది పడుతున్నామని సర్పంచ్ సుబ్బరత్నమ్మ తెలిపారు. శ్మశానానికి దారిని ఏర్పాటు చేయాలని పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధితశాఖ ఉన్నతాధికారులు స్పందించి శ్మశానానికి దారిని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వేడుకగా అర్జున తపస్మాన్

చంద్రగిరి: పట్టణంలో నిర్వహిస్తున్న మహాభారత ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అర్జున తపస్మాన్ కార్యక్రమాన్ని భక్తిప్రపత్తులతో నిర్వహించారు. అర్జున వేషధారి పద్యాలు పాడుతూ మెట్లు ఎక్కాడు. అక్కడి నుంచి విసిరిన నిమ్మపండ్ల కోసం భక్తులు పోటీ పడ్డారు. పలువురు మహిళలు సంతానం కోసం వర పడ్డారు. అన్నదానం చేశారు. శీతలపానియాలు అందజేశారు.

వైభవంగా కల్యాణోత్సవం



ఆలయంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేద పండితులు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఆర్డీఓ రామారావు దంపతులు

ఏర్పేడు: మండలంలోని గుడిమల్లం పరశురామేశ్వర స్వామి ఆలయంలో శ్రీకాళహస్తి ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకాళహస్తీశ్వర స్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. వేద పండితులు ఆలయంలో పలు హోమాలు, అభిషేకం, స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ఆలయంలో పూజలు..

శ్రీకాళహస్తి ఆర్డీఓ రామారావు దంపతులు, వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ నరసింహ యాదవ్, ఈఓ రామచంద్రారెడ్డి తదితరులు ఆలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్నారు. సర్పంచ్ సుబ్రమణ్యం, నాయకులు రాజేంద్ర, దినేష్ యాదవ్, మునిరాజా పాల్గొన్నారు.

ఆలయాల్లో బియ్యపు పవిత్రారెడ్డి పూజలు



కృష్ణంపల్లి మత్యాలమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి



కుంభాభిషేకం వేడుకలో పాల్గొన్న బియ్యపు పవిత్రారెడ్డి

ఏర్పేడు: మండలంలోని పలు ఆలయాల్లో ఆదివారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి పూజలు నిర్వహించారు. మండలంలోని నచ్చనేరి పంచాయతీ దుర్గిపేరిలో గ్రామస్తులు విరాళాలు సేకరించి నిర్మించిన విజయ గణపతి ఆలయంలో కుంభాభిషేక పూజలు జరుగుతున్నాయి. గ్రామస్తుల ఆహ్వానం మేరకు బియ్యపు పవిత్రారెడ్డి ఆదివారం ఆలయంలో స్వామివారికి అర్చనలు, పూజలు నిర్వహించారు. అలాగే ఆమె మండలంలోని కృష్ణంపల్లిలో మత్యాలమ్మ జాతరలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మునిరామిరెడ్డి, పెంచలయ్య, రాజేశ్వరి, వైస్ ఎంపీపీ జమ్మల శ్రీనివాసులు, నాయకులు పవన్‌కుమార్ యాదవ్, గురునాథం, మల్లిఖార్జునరెడ్డి, పత్రా సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా కుంభాభిషేకం

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): మండలంలోని శ్రీకృష్ణాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల ఆలయంలో మహా కుంభాభిషేం వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మండల ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్ర రెడ్డి పాల్గొని సీతారాముల వారిని దర్శించుకున్నారు. గ్రామస్తులు ఆమెకు దుశ్శాలువలతో సన్మానించి, స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉన్నం వాసుదేవ నాయుడు, సర్పంచ్ లత, నాయకులు చంద్ర, సురేష్, చిరంజీవి, కిషోర్, లక్ష్మి, వసంతమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంటలో జాతర సంబరం



గంగమ్మ తల్లి మూలవిరాట్



రేణిగుంట గంగమ్మ ఆలయం

రేణిగుంట: మండలకేంద్రం రేణిగుంటలో గంగ జాతర మూడు రోజులపాటు వైభవంగా జరగనుంది. సోమవారం ఉదయం గెరిగె ఊరేగింపు, మంగళవారం గంగమ్మ జాతర మహోత్సవం, గంగమ్మ ఆలయం ప్రాంగణంలో సామూహిక పొంగళ్లు, నైవేద్యం సమర్పణ, నడివీధి గంగమ్మ ఎదుట అంబళ్లు, అమ్మవారి మూలవిరాట్ విశ్వరూప దర్శనం ఏర్పాట్లు జరగనున్నాయి. బుధవారం నడివీధి గంగమ్మ ఎదుట అమ్మవారి ప్రతిష్ట, అమ్మవారి మహాదర్శన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ పెద్దలు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఏటా మూడు రోజుల పాటు ఎంతో వైభవంగా జరిగే ఈ జాతర మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వేలాదిగా తరలివస్తారు. ఈసారి కూడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు భారీగా ఏర్పాట్లు చేశారు.



రేణిగుంటలో విద్యుత్ వెలుగులు



అకాల వర్షంతో దెబ్బతిన్న వరి పంట



కాటూరు గ్రామంలో నీట మునిగిన వరిపంట

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షంతో వరి పంట దెబ్బతింది. మండలంలోని కాటూరు, కనమనంబేడు, నీర్పాకోట గ్రామాల్లోని 50 ఎకరాల్లోని వరిపంట నీట మునిగి దెబ్బతింది. కోత దశకు చేరుకున్న వరి పంట అకాల వర్షంతో నేలకొరిగింది. ఆరు కాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షంతో తీవ్రంగా నష్ట పోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి పెట్టిన వరిపంట దెబ్బతినడంతో రైతులు బాధ పడుతున్నారు. ప్రభుత్వం ధార్థిక సహాయం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.